



# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

శనివారం, మార్చి 8, 2025

సంపుటి : 10 సంచిక :14 రంగారెడ్డి ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ పేజీలు 8 వెల 4/-


# మాది టీ20 మోడల్

- గుజరాత్ మోడల్ కాలం చెల్లిన టెస్ట్ మ్యాచ్ మోడల్..
- ఇండియాటుడే కాన్‌క్లేవ్‌లో సీఎం రేవంత్‌రెడ్డి ఘాటు వ్యాఖ్యలు
- గుజరాత్ మినహా ఏ రాష్ట్రానికి కూడా మోదీ సహకరించడం లేదు
- పెట్టుబడులు ఏమొచ్చినా గుజరాత్‌కే వెళ్లాలంటున్నారు
- మోదీతో వ్యక్తిగత విభేదాల్లేవు.. ఆయన విధానాలతోనే విభేదిస్తున్నా..
- హైదరాబాద్ అభివృద్ధి 450 ఏళ్ల క్రితమే మొదలైంది
- ప్రజాస్వామ్యయుతంగా ఉండటమే కాంగ్రెస్ పార్టీ బలహీనత
- దక్షిణాది ప్రాతినిధ్యం తగ్గించి ప్రతీకారం తీర్చుకునేందుకు బీజేపీ ప్రయత్నం
- ఇక్కడ అధికారం లేనందునే నియోజకవర్గాల పునర్విభజన ప్రయత్నం
- అహ్మదాబాద్ కంటే హైదరాబాద్ తక్కువేం కాదు.. ఒలింపిక్స్ నిర్వహణకు అవకాశం ఇవ్వాలని డిమాండ్



న్యూఢిల్లీ: ప్రస్తుత పరిస్థితుల్లో తెలంగాణ రాష్ట్రానిది టీ%-%20 మోడల్, దేశానికి రోల్‌మోడల్ అని.. గుజరాత్ మోడల్ కాలం చెల్లిన టెస్ట్ మ్యాచ్ అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. గుజరాత్ మోడల్‌లో ఏ విధమైన సంక్షేమం లేదని, ఏమైనా అభివృద్ధి ఉందనుకుంటే అది మోదీ సీఎంగా ఉన్నప్పుడు ప్రయత్నించినదేనని పేర్కొన్నారు. ప్రధాన మంత్రి అయిన తర్వాత కూడా మోదీ గుజరాత్ కోసమే పనిచేస్తున్నారని ఆరోపించారు. దేశంలో ఏదైనా రాష్ట్రానికి పెట్టుబడులు వస్తే సహకరించడం లేదని.. గుజరాత్‌కు వెళ్లి పెట్టుబడులు పెట్టా లని చెబుతున్నారని విమర్శించారు. మోదీ ప్రధాని అయి ఉండీ ఇదేం పద్ధతని ప్రశ్నించారు. శుక్రవారం ఢిల్లీలో జరిగిన ఇండియాటుడే కాన్‌క్లేవ్‌లో పాల్గొన్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పలు అంశాలపై ఘాటు వ్యాఖ్యలు చేశారు. వివరాలు ఆయన మాటల్లోనే.. “గుజరాత్ మోడల్‌కు, తెలంగాణ మోడల్‌కు మధ్య ఎంతో తేడా ఉంది. మాది అభివృద్ధి, సంక్షేమం, సుపరిపాలన నమూనా. తెలంగాణ నమూనాతో ఎవరూ పోటీపడలేరు. అహ్మదాబాద్, హైదరాబాద్‌లోని మౌలిక వసతులను పోల్చిచూడాలి. హైదరాబాద్‌తో పోటీపడేలా ఔటర్ రింగు రోడ్డు, అంతర్జాతీయ విమానాశ్రయం అహ్మదాబాద్‌కు ఉన్నాయా? గుజరాత్‌లో ఫార్మా, ఐటీ పెట్టుబడులు ఉన్నాయా? గుజరాత్‌లో ఏం ఉంది? హైదరాబాద్ ఇప్పుడు అహ్మదాబాద్, ముంబై, బెంగళూరు, ఢిల్లీ నగరాలతో పోటీపడట్లేదు. మేం న్యూయార్క్, సియోల్, టోక్యోలతో పోటీపడాలనుకుంటున్నాం.

**చార్మినార్, గోల్కొండ కోట చంద్రబాబు కట్టారా?**

హైదరాబాద్ అభివృద్ధి ఇప్పుడు ప్రారంభమైంది కాదు. 450 ఏళ్లకుపైగా చరిత్ర ఉన్న నగరం. కులీకుతుబ్ షా నుంచి ప్రారంభమై నిజాం సర్కార్, తర్వాత బ్రిటిష్ ప్రభుత్వం, స్వాతంత్ర్యం తర్వాత మర్రి చెన్నారెడ్డి, చంద్రబాబునాయుడు, వైఎస్ రాజశేఖర్‌రెడ్డి.. అలా ఇప్పుడు నేను అభివృద్ధి చేస్తున్నా. చార్మినార్, గోల్కొండ కోట చంద్రబాబు ఏమైనా కట్టారా? హైదరాబాద్‌లో ప్రముఖ కట్టడాలన్నీ 450 ఏళ్ల కింద ప్రారంభమయ్యాయి. ప్రభుత్వాలు మారినా సీఎంలు మారినా అభివృద్ధి కొనసాగింది.

**బీసీలకు బీజేపీ అన్యాయం**

జనాభా లెక్కల్లో ఎస్సీ, ఎస్టీల లెక్కలు తీస్తున్నప్పుడు బీసీల లెక్కలు ఎందుకు చేయకూడదు. అందుకే జనగణనలో కులగణన కూడా చేపట్టాలని శాసనసభలో తీర్మానం

(మిగతా 2వ పేజీలో)



# ముగిసిన ఏపీ కేబినెట్ సమావేశం

- ప్రైవేటు వర్సిటీల చట్టసవరణ ప్రతిపాదనలకు ఆమోదం
- సీఎం చంద్రబాబు అధ్యక్షతన ఏపీ కేబినెట్ భేటీ
- పవన్, లోకేశ్, ఇతర మంత్రులు, ఉన్నతాధికారులు హాజరు
- పంచాయతీ రాజ్ శాఖ ప్రతిపాదనలకు కేబినెట్ ఆమోదం

ఏపీ సీఎం చంద్రబాబు అధ్యక్షతన నేడు రాష్ట్ర కేబినెట్ సమావేశం జరిగింది. సచివాలయంలో జరిగిన ఈ మంత్రివర్గ భేటీకి డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్, ఇతర శాఖల మంంత్రులు, సంబంధిత శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు. కీలక బిల్లులు, ప్రతిపాదనల గురించి ఈ కేబినెట్ భేటీలో చర్చించారు. ప్రైవేటు వర్సిటీల చట్ట సవరణ బిల్లుపై ఉన్నత విద్యాశాఖ ప్రతిపాదనలకు కేబినెట్ ఆమోదం లభించింది. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ప్రతిపాదనలకు ఆమోదం లభించింది. వైద్య ఆరోగ్య శాఖలో ప్రతిపాదనలకు కూడా కేబినెట్ పచ్చజెండా ఊపింది. 372 సివిల్ సర్జన్ పోస్టులు భర్తీ చేసేందుకు వైద్య ఆరోగ్య శాఖ ప్రతిపాదించగా... మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఇక, మద్యం దుకాణాల్లో సొండి కులాలకు 4 దుకాణాలు కేటాయించాలన్న నిర్ణయానికి కూడా ఆమోదం లభించింది. కుప్పంలో డిజిటల్ నెర్వ్ సెంటర్ ఏర్పాటుకు కూడా మంత్రివర్గం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.



## బకాయిల కోసం సచివాలయం చుట్టూ తిరగొద్దు: ఉద్యోగుల జేఏసీతో భట్టి

- ఉద్యోగుల జేఏసీతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సమావేశం
- తమ డిమాండ్లను భట్టి ముందుంచిన జేఏసీ ప్రతినిధులు
- 8 వేల కోట్ల బకాయిలను క్రమపద్ధతిలో చెల్లిస్తామని భట్టి హామీ
- ఏప్రిల్ నుంచి నెలకు రూ.600 కోట్లు చెల్లిస్తామని వెల్లడి




## మంత్రి లోకేశ్ సమక్షంలో వాద్వానీ ఫౌండేషన్‌తో ఏపీ ప్రభుత్వ అవగాహన ఒప్పందం

- ఎంవోయూపై సంతకాలు చేసిన వాద్వానీ గ్రూప్ ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు
- పాలనా సామర్థ్యం, పౌర సేవలు మెరుగుపడతాయన్న లోకేశ్
- డిజిటల్ నైపుణ్యాలతో కూడిన శ్రామికశక్తి ఏర్పడుతుందని వెల్లడి

## ఎప్పుడు ఎన్నికలు వచ్చినా బీఆర్ఎస్ కు జై కొట్టేందుకు జనం సిద్ధంగా ఉన్నారు: కేసీఆర్

- ఎర్రవెల్లి ఫాం హౌస్ లో బీఆర్ఎస్ నేతలతో కేసీఆర్ సమావేశం
- ఏప్రిల్ 27కి బీఆర్ఎస్ పుట్టి 25 ఏళ్లు
- వరంగల్ లో లక్ష మందితో సభ నిర్వహించాలని కేసీఆర్ నిర్ణయం





బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నేడు ఎర్రవెల్లి ఫాంహౌస్ లో పార్టీ నేతలతో సమావేశమయ్యారు. వారికి భవిష్యత్ దిశానిర్దేశం చేశారు. తెలంగాణ ప్రజలు ఇవాళ కష్టాల్లో ఉన్నారని, కాంగ్రెస్ హామీలు నమ్మి మోసపోయి గోసపడుతున్నారని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ ప్రభుత్వ నిజస్వరూపం ఏంటో ప్రజలకు అర్థమైందని, ఎప్పుడు ఎన్నికలు వచ్చినా బీఆర్ఎస్ కు జై కొట్టేందుకు సిద్ధంగా ఉన్నారని కేసీఆర్ స్పష్టం చేశారు. బీఆర్ఎస్... తెలంగాణ ప్రజలు నిర్మించుకున్న

(మిగతా 2వ పేజీలో)

# 18 లేదా 19న బడ్జెట్

- 12 నుంచి బడ్జెట్ సమావేశాలు.. నోటిఫికేషన్ విడుదల చేసిన గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ
- ఎస్సీ వర్గీకరణ, బీసీ రిజర్వేషన్ బిల్లులు ఆమోదించే అవకాశం
- 27 వరకు సమావేశాలు కొనసాగే సూచనలు






## పెంచాల్సిన వేతనాలను తగ్గించడమేమిటి?: బండి సంజయ్

- ఉద్యోగులకు డీఏలు ఇవ్వడం లేదని, ఔట్ సోర్సింగ్ సిబ్బందికి వేతనాలు పెంచడం లేదని విమర్శ
- డ్రైవర్లు, వర్క్ ఇన్‌స్పెక్టర్లకు 25 శాతానికి పైగా వేతనాలు తగ్గించారని ఆగ్రహం
- కాంగ్రెస్ ప్రభుత్వం మతిలేని చర్యలకు పాల్పడుతోందన్న బండి సంజయ్

## ఎస్ఎల్బీసీ టన్నెల్ వద్ద కొనసాగుతున్న సహాయక చర్యలు... రంగంలోకి కేరళ డాగ్ స్క్వాడ్

- ఫిబ్రవరి 22న ఎస్ఎల్బీసీ టన్నెల్ వద్ద ప్రమాదం
- పైకప్పు కూలి 8 మంది చిక్కుకుపోయిన వైనం
- 14 రోజులుగా కొనసాగుతున్న రెస్క్యూ ఆపరేషన్



# మల్కాజ్‌గిరి సర్కిల్ పరిధిలో అనుమతులు లేకుండా యదేచ్ఛగా అక్రమ నిర్మాణాలు

**నోటీసుల పేరుతో వసూళ్లకు పాల్పడుతున్న కలెక్షన్ కింగ్ చైన్మెన్ నాగరాజు**

**అక్రమ నిర్మాణాలపై ఫిర్యాదు చేస్తే వదిలేయమంటూ సలహాలు ఇస్తున్న చైన్మెన్ నాగరాజు**





వార్త మిర్రర్, మల్కాజిగిరి: మల్కాజిగిరి సర్కిల్ పరిధిలో నిబంధనలకు విరుద్ధంగా యదేచ్ఛగా అక్రమ నిర్మాణాలు కొనసాగుతున్న జిహెచ్ఎంసి టౌన్ ప్లానింగ్ అధికారులు నోటీసులు జారీ చేస్తూ కాలయాపన చేస్తున్నారని సర్కిల్ ప్రజలు బహిరంగంగా విమర్శిస్తున్నారు. వివరాల్లోకి వెళ్తే సర్కిల్ పరిధిలోని మల్కాజిగిరి, ఈస్ట్ ఆనంద్ బాగ్,గౌతమ్ నగర్, నేరేడుమేట్ డివిజన్లో అక్రమ నిర్మాణాలు జోరుగా కొనసాగుతున్న టౌన్ ప్లానింగ్ అధికారులు పట్టించుకోక పోవడంలో ఆంతర్యం ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు. మల్కాజ్గిరి డివిజన్లోని బండ చెరువు ఎఫ్ టి ఎల్ పరిధిలో ఎలాంటి అనుమతులు లేకుండా భవన నిర్మాణదారుడు మూడంతస్తుల నిర్మాణం చేపడుతున్న టౌన్ ప్లానింగ్ అధికారులు పట్టించుకోకపోవడం పట్ల సర్వత్ర విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. టౌన్ ప్లానింగ్ ఏసిపి అక్రమ నిర్మాణాలను గుర్తించి వాటిపై చర్యలు తీసుకునేందుకు నోటీసులు జారీ చేయాలని కిందిస్థాయి సిబ్బందికి చెప్తుండడంతో ఇదే ఆసరాగా చేసుకున్న చైన్ మెన్ నాగరాజు నోటీసుల జారీ పేరుతో భవన నిర్మాణదారులను వద్దనుండి అందిన కాడికి డబ్బులు దండుకుంటున్నట్లు సదర్ నిర్మాణదారులు పేర్కొనడం గమనార్హం. అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకునేందుకు జారీ చేసే నోటీసులు చైన్ మెన్ నాగరాజుకు బంగారు బాతు లా మారాయని పలువురు పేర్కొంటున్నారు. ఫిర్యాదు చేసిన, దినపత్రికలలో కథనాలు వచ్చిన అక్రమ నిర్మాణాలను చూసి చూడనట్లు వదిలేయాలంటూ ఫిర్యాదు చేసిన వారికి సలహాలు ఇస్తున్నాడు అంటే నాగరాజు ఏ మేరకు డబ్బులు తీసుకున్నాడో అర్థమవుతుందని ఫిర్యాదుదారులు పేర్కొంటున్నారు. గత మూడు నెలల నుండి గోపాల్ నగర్, సఫిల్గుడా మినీ ట్యాంక్ బండి ఎఫ్ టి ఎల్ పరిధిలోని అక్రమ నిర్మాణం పై మల్కాజ్గిరి బ్యాంక్ ఆఫ్ ఇండియా పక్కన అక్రమ నిర్మాణం పై ఫిర్యాదు చేసిన నోటీసులు ఇవ్వకుండా నాగరాజు కాలయాపన చేయడంలో ఆంతర్యం ఏమిటో అని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపం వలన అక్రమ నిర్మాణాల వద్ద చైన్మెన్ నాగరాజు ఆడిందే అట పాడిందే పాటగా నడుస్తుందని ఇప్పటికైనా సంబంధిత విభాగం ఉన్నత అధికారులు స్పందించి అక్రమ నిర్మాణపై చర్యలు తీసుకుంటార అని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.







## మహిళా దినోత్సవం బిసి మహిళల సాధికారిక సదస్సులో భారతీయ సంస్కృతిలో మహిళలకు ఎంతో గొప్ప స్థానం ఉంది

### తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బద్దం ధనుంజయ్ గౌడ్

హైదరాబాద్ వార్త మిర్రర్ ప్రతినిధి గణేష్ సాగర్ : హైదరాబాద్ చిక్కడపల్లి. శ్రీ త్యాగ రాయ ధ్యాన సభ కళా మారుతి వేదిక లో జరిగిన మహిళా దినోత్సవం బీసీ మహిళల సాధి కారిక సదస్సులో పాల్గొన్న బద్దం ధనుంజయ గౌడ్, వేదిక పైన ఆదర్శ కిరణం బ్రోచర్ ఆవి ష్కరించారు, కార్యక్రమానికి హాజరైన బద్దం ధనుంజయ్ గౌడ్ కు మెమొంటోనీ అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బద్దం ధనుంజయ్ గౌడ్ మాట్లాడుతూ భారతీయ సంస్కృతిలో మహిళలకు ఎంతో గొప్ప స్థానం ఉంది అన్నారు. ఒక తల్లిగా. ఒక సోదరిగా. ఒక భార్యగా. ఒక స్నేహితురాలిగా మహిళలు పురుషుల జీవితాల్లో ఎంతో గొప్ప పాత్రను పోషిస్తారని. కుటుంబం కోసం త్యాగం చేసే మహిళలు వెనుకబడినట్లు కాదు అని అన్నారు. మనం ముందు ఉండటం కోసం వారు మన వెనక నడుస్తారు అని అన్నారు. వారి జీవితాన్ని తమ కుటుంబం కోసం సమాజం కోసం, అంకితం చేస్తున్నారు అలాంటి స్త్రీమూర్తుల అందర్నీ గౌరవించేలా మహిళా దినోత్సవం కార్యక్రమానికి విచ్చేసినందుకు సంతోషంగా ఉందని తెలిపారు, మహిళా దినోత్సవాన్ని స్ఫూర్తిగా తీసుకొని ప్రతిరోజు మహిళలను గౌరవిస్తూ కొనసాగాలని అన్నారు. మాజీ శాసనమండలి చైర్మన్ కనక మామిడి స్వామి గౌడ్, తెలంగాణ రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్, అమృత యాదవ్, మహాలక్ష్మి రామన్ గౌడ్, సబితా కిషోర్, సతీష్ గౌడ్, బిక్క రామదాసు, నిర్మల జగ్గారెడ్డి, బాల లక్ష్మి, మంజుల గౌడ్ లలిత పాల్గొన్నారు

# ప్రభుత్వ స్థలాల్లో చొరబడితే ల్యాండ్ గ్రాబింగ్ కేసులు తప్పవు


**ముమ్మాటికీ ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ 710.. కోర్టులను తప్పుదారి పట్టిస్తున్న పద్మశాలి టౌన్షిప్**

**సర్వే నంబర్ 158 ఆర్డర్ తో 710 లో ఆక్రమణలు.. 710 లో ఆక్రమణకు పాల్పడితే పిడి కేసులు తప్పవు**


కాప్రా,వార్త మిర్రర్,మార్చి 07:కాప్రా రెవెన్యూ పరిధిలోని పద్మశాలి టౌన్షిప్ కు ఎదురుగా ఉన్న 2.35గుంటల స్థలం సర్వేనెంబర్ 710/1 ముమ్మాటికి ప్రభుత్వ భూమిని అని కాప్రా తాసిల్దార్ సుచరిత స్పష్టం చేశారు.ఇటీవల కాలంలోనే కొందరు వ్యక్తులు తరచుగా ఆక్రమణలకు పాల్పడుతున్నారని అలాంటి వారిపై ఇకపై ఉపేక్షించే లేదని ఆమె హెచ్చరించారు.సర్వేనెంబర్ 158 పై కోర్టులో ఆర్డర్ తెచ్చి 710/1 సర్వే నెంబర్లలో ఆక్రమణలకు పడితే భూ కబ్జాదారులపై పిడి యాక్ట్ కింద కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.ఇటీవల నిర్వహించిన భూ సర్వేల్లో సైతం ఆ స్థలం 170/1 పరిధిలోకి వచ్చింది అన్నారు.100 కోట్ల విలువైన స్థలాన్ని తప్పుడు డాక్యుమెంట్లతో పదేపదే ఆక్రమిస్తూ కవ్వింపు చర్యలకు పాల్పడుతున్నారని అలాంటి వారిని ఇకపై ఉద్దేశించే పరిస్థితి లేదన్నారు.ఇప్పటికే జవహర్ నగర్ పోలీస్ స్టేషన్లో పలువురుపై ఫిర్యాదులు చేశామని, తమ విధులకు ఆటంకం కలిగిస్తూ,ప్రభుత్వ స్థలాల్లో చొరబడేందుకు ప్రయత్నిస్తున్నారని,తమ స్థలాన్ని లీజుకు ఇచ్చిన వ్యక్తులపై లీజు తీసుకున్న వ్యక్తులపై జవహర్ నగర్ పోలీసులకు ఫిర్యాదు చేయనున్నట్లు ఆమె తెలిపారు.

### 100 కోట్ల ప్రభుత్వ స్థలానికి ఎసరు..


కాప్రా రెవెన్యూ పరిధిలోని సర్వేనెంబర్ 710/1 లో సుమారు 100 కోట్ల రూపాయల విలువ చేసే రెండు ఎకరాల 35 గుంటల ప్రభుత్వ స్థలాన్ని కొందరు భూకబ్జాదారులు ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్నట్టు రెవిన్యూ అధికారులు వెల్లడించారు .వారం రోజుల్లో రెండు సార్లు కబ్జా చేసేందుకు చేసిన ప్రయత్నాలను కాప్రా తాసిల్దార్ సుచరిత కూల్చివేతలు చేపట్టి అడ్డుకున్నారు.గతంలో రెండు ఎకరాల 35 గుంటల స్థలంలో కాప్రా తాసిల్దార్ కార్యాలయంతో పాటు ప్రభుత్వ ఆసుపత్రి,పోలీస్ స్టేషన్,ప్రభుత్వ కళాశాల ఏర్పాటుకు గాను ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామని రెవిన్యూ అధికారులు తెలిపారు. ముమ్మాటికీ ప్రభుత్వ స్థలమైన అంటూ రెవెన్యూ అధికారులు ముందుకు పోతుంటే పద్మశాలి టౌన్షిప్ పాలకవర్గం ఇట్టి స్థలం తమదేనంటూ గతంలో దేశాయ్ డెవలపర్స్ కి అగ్రిమెంట్ కూడా చేశారు.అగ్రిమెంట్ ను రద్దుచేసి ఇటీవలే మరొకరికి లీజుకు ఇచ్చినట్లు సమాచారం.లీజులో భాగంగానే చదును చేస్తుంటే రెవెన్యూ అధికారులు అడ్డుకున్నారు.పద్మశాలి టౌన్షిప్ అధ్యక్షులు సీతా ఆంజనేయులు గురువారం ప్రెస్ మీట్ ఏర్పాటు చేసి సర్వేనెంబర్158 లో రేకులతో ప్రహరీ ఏర్పాటు చేస్తుంటే రెవెన్యూ అధికారులు అడ్డుకుంటున్నారని,తమకు హైకోర్టు అనుకూలంగా తీర్పు ఇచ్చిందని పేర్కొన్నారు. సర్వేనెంబర్ 710/1 స్థలాన్ని సర్వేనెంబర్ 158 గా పేర్కొంటూ అటు న్యాయస్థానాన్ని,ఇటు అధికారులను,ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారనీ అటు రెవెన్యూ అధికారులు, ఇటు స్థానికులు ఆరోపిస్తున్నారు.మాస్టర్ ప్లాన్ ప్రకారం,గూగుల్ మ్యాప్ లోను పద్మశాలి టౌన్షిప్ స్వాగత ద్వారానికి ఎదురుగా రోడ్డుకు అటువైపు ఉన్న ఖాళీ స్థలం స్పష్టంగా 710/1 గా పేర్కొంటున్నప్పటికీ పద్మశాలి టౌన్షిప్ అధ్యక్షులు సీతా ఆంజనేయులు అందరిని తప్పుదారి పట్టించడం కోసమేరుపు అని స్థానికులు విమర్శిస్తున్నారు.పద్మశాలి టౌన్షిప్ కు చెందిన పాలకవర్గం ప్రతినిధులు సీత ఆంజనేయులు,అతినగరం సుదేశ్,అవ్వారు రామకృష్ణ, పున్న రమేష్,కర్నాటి నాగభూషణం పద్మశాలి టౌన్షిప్ లోని పార్కులు ఖాళీ స్థలాలను సైతం అమ్ముకున్నారని వారిపై జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ లో పలు కేసులు కూడా నమోదు అయినట్లు స్థానికులు పేర్కొన్నారు.సర్వే




నెంబర్ 710/1 ఆక్రమణలోనూ వీరి పాత్ర ఉందని గురువారం రెవెన్యూ అధికారులు రేకులతో ఏర్పాటు చేస్తున్న ప్రహరీని తొలగిస్తుంటే వీరిలో కొందరు వ్యక్తులు అడ్డుకున్నారని వారితోపాటు లీజుకు తీసుకున్న వ్యక్తులపై పోలీసులకు ఫిర్యాదు చేసి ల్యాండ్ గ్రాబింగ్ కేసులు పెట్టాలని స్థానికులు డిమాండ్ చేశారు.రెండు ఎకరాల 35 గుంటల స్థలానికి ఫెన్సింగ్ ఏర్పాటు చేసి భావితరాలకు ఉపయోగపడేలా కాపాడాలని స్థానికులు కోరుతున్నారు.










## లార్వా నిర్మూలనకు డ్రోన్ సహాయంతో పిచికారీ:స్వర్ణ రాజ్

### ఆయిల్ బాల్స్ ని విడుదల చేస్తున్న కార్పొరేటర్

### సేకరించిన దోమలపై అవగాహన

### లార్వా నిర్మూలనకు డ్రోన్ల వినియోగం

కాప్రా,వార్త మిర్రర్,మార్చి 07:కాప్రా డివిజన్ పరిధిలో పెద్ద మొత్తంలో నీరు నిల్వ ఉన్న ప్రాంతాలను గుర్తించి అందులో మస్కిటో లార్వా వృద్ధి చెందకుండా డ్రోన్ సహాయంతో శుక్రవారం పిచికారి చేయడంతో పాటు మురుగునీరు నిల్వలో ఆయిల్ బాల్స్ ను వినియోగించారు.సాకేత్ కాలనీలోని పార్క్ రెసిడెన్సి,గోకుల్ రెసిడెన్సి అపార్ట్ మెంట్ పక్కన గల మురుగునీరు నిల్వ ఉన్న ప్రాంతంలో (సుమారు ఎకరం ప్రాంతంలో) కాప్రా డివిజన్ కార్పొరేటర్ స్వర్ణరాజు శివమణి చేతుల మీదుగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. దోమ లార్వా నిర్మూలనలో భాగంగా జిహెచ్ఎంసి ఎల్బీనగర్ జోనల్ కమీషనర్ హేమంత్ పాటిల్ ఆదేశాల మేరకు ఎంటమాలజీ విభాగం ఆధ్వర్యంలో డిప్యూటీ కమిషనర్ జగన్,కాప్రా సర్కిల్ అసిస్టెంట్ ఎంటామాలజిస్ట్ డి.రమేష్ పర్యవేక్షణలో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.ఆయిల్ బాల్స్ వల్ల ఆయిల్ మొత్తం నీటి పైన ఒక పోరా లాగా ఏర్పడి నీటిలో గల లార్వాకు ఆక్సిజన్ అందకుండా చేస్తుందన్నారు.ఆక్సిజన్ అందకపోవడంతో లార్వా చనిపోతుందన్నారు.దీనివల్ల దోమల బెడద తగ్గి,దోమల ద్వారా వ్యాపించే వ్యాధుల బారిన పడకుండా ఉండవచ్చున్నారు.డ్రోన్ సహాయంతో నీటి నిలువ ఉన్న మధ్య ప్రాంతం (మలేరియా సిబ్బంది వెళ్ల లేని ప్రదేశం)లో డ్రోన్ సహాయంతో స్ప్రే చేసే అవకాశం ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో కాలనీ ప్రెసిడెంట్,అపార్ట్ మెంట్ వాసులు వినోద్,ప్రసాద్,శ్రీనివాస్,బివి శర్మ,ఇంచార్జీ ఈఎఫ్ఏ అనిల్,ఎంటమాలజి సిబ్బంది పాల్గొని,దోమలపై వాటి వలన వ్యాపించి వ్యాధులపై అవగాహన కార్యక్రమాలను చేపట్టారు.

## ఐలమ్మ మనుమడికి ఘన నివాళులర్పించిన టీఆర్ఆర్ఎస్ నాయకులు

### చిట్యాల రాంచందర్ మృతి రజకులకు తీరనిలోటు





జనగామ, మార్చి 07(వార్త మిర్రర్ నెట్వర్క్ ఇన్చార్జి ఉప్పల వెంకటేష్):

పాలకుర్తి గ్రామ సర్పంచ్ గా 21 సం.లుగా పాలించిన చాకలి ఐలమ్మ మనుమడు చిట్యాల రాంచంద్రయ్య పార్థివ దేహానికి పుష్పగుచ్చం ఉంచి నివాళులర్పించి అంతిమయాత్రలో పాల్గొన్న రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోలిపాక లక్ష్మణ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు సాంబరాజు కుమార్,ఏదునూరి వీరన్న,మిన్నలపురం జలంధర్, రాష్ట్ర కళామండలి ప్రధాన కార్యదర్శి యామంకి యుగేంధర్,జనగామ జిల్లా గౌరవ అధ్యక్షులు రాపర్తి యాకన్న, జిల్లా అధ్యక్షులు ఏదునూరి నరేష్, జిల్లా అధ్యక్షురాలు కాసర్ల యాకలక్ష్మీ,మేడ్చల్ జిల్లా అధ్యక్షులు చాగంటి వెంకటేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి కోలిపాక రాములు కాప్రా మండల అధ్యక్షులు పొలాస సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.



## అడుగంటుతున్న భూగర్భ జలాలు ఎండిపోతున్న వరి పొలాలు

### ట్యాంకర్ల ద్వారా వరి పొలాలకు నీళ్లు అందిస్తున్న రైతులు

సంస్థాన్ నారాయణపుర్, మార్చి 07(వార్త మిర్రర్ నెట్వర్క్ ఇంచార్జ్ ఉప్పల వెంకటేష్):

యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపుర్ మండల కేంద్రంలో బోరు నీటిని నమ్ముకొని వరి పంటలు వేస్తే వేసవికాలం కంటే ముందే ఎండల తీవ్రత ఎక్కువ ఉండడంతో భూగర్భ జలాలు ఎండిపోవడంతో నీరు లేక చేతికి రావాల్సిన పంట...అందకుండా పోతుందని ఉద్దేశంతో గత పది రోజులుగా రోజు రెండు ట్యాంకర్ల నీటిని కొంటూ వరి పొలాలకు నీరు అందించిన రైతులు ఐనా గాని పొలాలకు కావలసిన నీరు అందకపోవడంతో చివరికి వరి పొలాల్లోకి పశువులను మేపుతున్న రైతన్నలు.... ఒక్కో ఎకరానికి సుమారు 70 వేల వరకు పెట్టుబడి పెట్టాము.... తమను ప్రభుత్వం ఆదుకోవాలని ఆపన్నహస్తం కోసం ఎదురుచూస్తున్న రైతులు



## మరోసారి మానవత్వాన్ని చాటుకున్న...

### టి ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బొబ్బల వెంకట్రామిరెడ్డి (టామ్ రెడ్డి)

నల్లగొండ జిల్లా వార్త మిర్రర్ ప్రతినిధి...నల్లగొండ జిల్లా చండూరు మున్సిపాలిటీలోని పుల్లెంల గ్రామానికి చెందిన చాపల శంకర్ గత కొద్ది రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందాడు విషయం తెలుసుకున్న టి ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బొబ్బల వెంకట్రామిరెడ్డి (టామ్ రెడ్డి) శంకర్ కుటుంబాన్ని పరామర్శించి 20 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించి మానవత్వం చాటుకున్నారు. శంకర్ కుటుంబ సభ్యులకు అధైర్యపడవద్దు అని, ఎలాంటి అవసరం వచ్చిన నేను ఉన్నాను అని భరోసా కల్పించి ధైర్యాన్ని నింపారు.

# విజిబుల్ పోలీసింగ్ కార్యక్రమం ద్వారా ప్రజలకు మరింత చేరువ

### మహిళా సిబ్బందికి ప్రత్యేక వసతులతో కూడిన ఆధునిక నూతన పోలీస్ స్టేషన్ భవనాన్ని త్వరలో నిర్మిస్తాం

### కమిషనర్ సుధీర్ బాబు ఐపీఎస్




యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్)

శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా పోలీసు సిబ్బంది పనితీరు, సామాన్య ప్రజలకు అందిస్తున్న సేవలను సమీక్షించడానికి కమిషనర్ సుధీర్ బాబు ఐపిఎస్ అడ్డగూడూరు పోలీస్ స్టేషన్ సందర్శించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, విజిబుల్ పోలీసింగ్ కార్యక్రమం ద్వారా ప్రజలకు మరింత చేరువ అయ్యేందుకు ప్రయత్నిస్తున్నామని, సైకిల్ పెట్రోలింగ్ వంటి విధానాల ద్వారా స్థానిక ప్రజలతో మమేకమై సైబర్ సెక్యూరిటీ, రోడ్ సేఫ్టీ, డ్రగ్ అవేర్నెస్, మహిళా భద్రత వంటి అంశాల మీద ప్రజలలో మరింతగా అవగాహన కల్పిస్తున్నామని పేర్కొన్నారు. అధికారులు, సిబ్బంది మరియు మహిళా సిబ్బందికి ప్రత్యేక వసతులతో కూడిన అత్యాధునిక నూతన పోలీస్ స్టేషన్ భవనాన్ని త్వరలోనే నిర్మిస్తామని, ఇప్పటికే భవన నిర్మాణానికి సంబంధించి స్థల కేటాయింపు పూర్తయిందని, త్వరలోనే నిర్మాణం చేపడతామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా స్టేషన్ రికార్డులను, కేసుల దర్యాప్తు ప్రగతిని పరిశీలించడంతో పాటు రిసెప్షన్, పెట్రోలింగ్ స్టాఫ్ వంటి పలు విభాగాల పనితీరు, సీసీటీవీల నిర్వహణ వంటి అంశాలను సమీక్షించారు. సమస్యాత్మక ప్రాంతాల సిబ్బంది ఎల్లవేళలా అప్రమత్తంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణకు తీసుకుంటున్న చర్యలను అడిగి తెలుసుకున్నారు. మహిళా భద్రతకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిసిపి యాదాద్రి రాజేష్ చంద్ర, ఐపీఎస్ మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ నిర్లక్ష్యంతో ఎండిపోయిన పంట పొలాల పరిశీలనకు- మాజీ ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డి

### భువనగిరి రైతు నాయకులు రైతులు కదలి రావాలి-డాక్టర్ ర్యాకల శ్రీనివాస్





యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్)

తెలంగాణ ప్రభుత్వం నిర్లక్ష్యంతో భువనగిరి మండలంలోని పలు గ్రామాల్లో ఎండిపోయిన పంట పొలాలను పరిశీలించేందుకు నేడు భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి పర్యటనకు రైతులు, రైతు సంఘం నాయకులు భారీ సంఖ్యలో కదలి రావాలని తెలిపారు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్, పర్యటన వివరాలు తెలుపుతూ హనుమపురం, ఉదయం 8 గంటలకు, మన్నె వారిపంపు 8 గంటల 30 నిమిషాలకు, వడపర్తి 9 గంటలకు, చందుపట్ల 9 గంటల 40 నిమిషాలకు,బండ సోమారం 10 గంటల 15 నిమిషాలకు, గౌస్ నగర్ 10 గంటల 30 నిమిషాలకు, యర్రబెల్లి 11 గంటలకు, నాగిరెడ్డిపల్లి 12 గంటలకు పలు గ్రామాల్లో పంట పొలాలను పరిశీలిస్తూ, రైతు సమస్యలను అడిగి తెలుసుకొని, రైతన్నలపై ప్రభుత్వం అనుసరిస్తున్న మొండి వైఖరిని నిరసిస్తూ పర్యటన ఉంటుందని తెలిపారు, బిఆర్ఎస్ నాయకులు, పార్టీ శ్రేణులు, రైతు నాయకులు రైతులు పాల్గొనాలని తెలిపారు, జిల్లా బిఆర్ఎస్ నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్

# మల్కాజ్ గిరి సర్కిల్ పరిధిలో అనుమతులు లేకుండా యదేచ్చగా అక్రమ నిర్మాణాలు

### నోటీసుల పేరుతో వసూళ్లకు పాల్పడుతున్న కలెక్షన్ కింగ్ చైన్మెన్ నాగరాజు

### అక్రమ నిర్మాణాలపై ఫిర్యాదు చేస్తే వదిలేయమంటూ సలహాలు ఇస్తున్న చైన్మెన్ నాగరాజు





వార్త మిర్రర్, మల్కాజిగిరి:మల్కాజిగిరి సర్కిల్ పరిధిలో నిబంధనలకు విరుద్ధంగా యదేచ్ఛగా అక్రమ నిర్మాణాలు కొనసాగుతున్న జిహెచ్ఎంసి టౌన్ ప్లానింగ్ అధికారులు నోటీసులు జారీ చేస్తూ కాలయాపన చేస్తున్నారని సర్కిల్ ప్రజలు బహిరంగంగా విమర్శిస్తున్నారు. వివరాల్లోకి వెళ్తే సర్కిల్ పరిధిలోని మల్కాజిగిరి, ఈస్ట్ ఆనంద్ బాగ్,గౌతమ్ నగర్, నేరేడుమేట్ డివిజన్లో అక్రమ నిర్మాణాలు జోరుగా కొనసాగుతున్న టౌన్ ప్లానింగ్ అధికారులు పట్టించుకోకపోవడంలో ఆంతర్యం ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు. మల్కాజ్గిరి డివిజన్లోని బండ చెరువు ఎఫ్ టి ఎల్ పరిధిలో ఎలాంటి అనుమతులు లేకుండా భవన నిర్మాణదారుడు మూడంతస్తుల నిర్మాణం చేపడుతున్న టౌన్ ప్లానింగ్ అధికారులు పట్టించుకోకపోవడం పట్ల సర్వత్ర విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. టౌన్ ప్లానింగ్ ఏసిపి అక్రమ నిర్మాణాలను గుర్తించి వాటిపై చర్యలు తీసుకునేందుకు నోటీసులు జారీ చేయాలని కిందిస్థాయి సిబ్బందికి చెప్తుండడంతో ఇదే ఆసరాగా చేసుకున్న చైన్ మెన్ నాగరాజు నోటీసుల జారీ పేరుతో భవన నిర్మాణదారులను వద్దనుండి అందిన కాడికి డబ్బులు దండుకుంటున్నట్లు సదర్ నిర్మాణదారులు పేర్కొనడం గమనార్హం. అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకునేందుకు జారీ చేసే నోటీసులు చైన్ మెన్ నాగరాజుకు బంగారు బాతు లా మారాయని పలువురు పేర్కొంటున్నారు. ఫిర్యాదు చేసిన, దినపత్రికలలో కథనాలు వచ్చిన అక్రమ నిర్మాణాలను చూసి చూడనట్లు వదిలేయాలంటూ ఫిర్యాదు చేసిన వారికి సలహాలు ఇస్తున్నాడు అంటే నాగరాజు ఏ మేరకు డబ్బులు తీసుకున్నాడో అర్థమవుతుందని ఫిర్యాదుదారులు పేర్కొంటున్నారు. గత మూడు నెలల నుండి గోపాల్ నగర్, సఫిల్గుడా మినీ ట్యాంక్ బండి ఎఫ్ టి ఎల్ పరిధిలోని అక్రమ నిర్మాణం పై మల్కాజ్గిరి బ్యాంక్ ఆఫ్ ఇండియా పక్కన అక్రమ నిర్మాణం పై ఫిర్యాదు చేసిన నోటీసులు ఇవ్వకుండా నాగరాజు కాలయాపన చేయడంలో ఆంతర్యం ఏమిటో అని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపం వలన అక్రమ నిర్మాణాల వద్ద చైన్మెన్ నాగరాజు ఆడిందే అట పాడిందే పాటగా నడుస్తుందని ఇప్పటికైనా సంబంధిత విభాగం ఉన్నత అధికారులు స్పందించి అక్రమ నిర్మాణపై చర్యలు తీసుకుంటార అని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.






## గ్రీన్ గ్రోవ్ పాఠశాలలో గ్రాడ్యుయేషన్ సర్మనీ

సంస్థాన్ నారాయణపూర్, మార్చి 07(వార్త మిర్రర్ నెట్వర్క్ ఇంచార్జ్ ఉప్పల వెంకటేష్):

యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపూర్ నారాయణపుర్ మండల కేంద్రంలోని గ్రీన్ గ్రోవ్ పాఠశాల యందు చిన్నారి విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ సర్మని కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు, పాఠశాల చైర్పర్సన్ బండి వీణా అనిల్ కుమార్ రెడ్డి జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రీ ప్రైమరీ విద్యను పూర్తి చేసుకొని ఒకటవ తరగతి లోకి విచ్చేస్తున్న విద్యార్థులకు, ఐదవ తరగతి పూర్తిచేసుకుని ఆరవ తరగతి లోకి అడుగిడుతున్న విద్యార్థి విద్యార్థులకు మెరిట్ సర్టిఫికెట్లును , అదేవిధంగా క్రీడా పోటీలలో విజేతలకు బహుమతులు అందజేశారు ఈ బహుమతులను, సర్టిఫికెట్లను స్థానిక పెద్దలు జెక్కిడి మధు సూదన్ రెడ్డి, జెక్కిడి సుదర్శన్ రెడ్డి ల చేతుల మీదుగా అందజేయడం జరిగింది. విద్యార్థిని విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. అనిల్ రెడ్డి ఎడ్యుకేషన్ సొసైటీ సలహాదారు బండి అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ స్థాయి విద్యార్థులకు కూడా ఉన్నత స్థాయి విద్యనందించాలనే లక్ష్యంతో గ్రీన్ గ్రోవ్ సంస్థలు పనిచేస్తున్నాయని తెలియజేశారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ లక్ష్మి , మురళి , మౌనిక స్వప్న రెడ్డి , విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.







## తాజ్ పూర్ పాఠశాలలో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

### బాధ్యతగా చదివితే రేపటి అధికారులు మీరే - డాక్టర్ ర్యాకల శ్రీనివాస్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్) భువనగిరి మండలం తాజ్ పూర్(ఎంపీయూపిఎస్ ) పాఠశాలలో ఘనంగా స్వయం స్వపరిపాలన దినోత్సవం విద్యార్థులు ఉల్లాసంగా ఉత్సాహంగా పాల్గొన్నారు. ఎంఈఓ గా రేహాన్, ఎమ్మార్వో గా కౌశిక్,ప్రధానోపాధ్యాయులు గా సుహాన మరియు ఉపాధ్యాయులుగా విద్యార్థులు పాల్గొని స్వయం స్వపరిపాలన దినోత్సవం ఘనంగా జరుపుకొన్నారు. ఈ వేడుకలలో ముఖ్య అతిథిగా డా. ర్యాకల శ్రీనివాస్ మాట్లాడుతూ చిన్ననాటి నుంచి గొప్ప చదువులు చదివి నేడు మీరు పోషించిన పాత్రలు నిజమవుతాయని రేపటి అధికారులు కూడా మీరే అని అన్నారు.నేటి విద్యార్థులే భావితరాలకు పునాదులని, బాగా చదువుకొని మీ తల్లిదండ్రులకు , పాఠశాలకు మరియు మన గ్రామానికి మంచి పేరు తీసుకొని వస్తారని ఆశిస్తున్నానని విద్యార్థులను ఆశీర్వదిస్తూ వారికి బహుమతులను అందజేశారు. అదే విధంగా ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు పాల్గొని విజయవంతం చేశారు.



## మదినగూడ లో కల్కి భగవాన్ జన్మదిన వేడుకలు

మియాపూర్ వార్త మిర్రర్ : మియాపూర్ మదినగూడ లోని అమ్మ భగవాన్ ఆలయంలో కల్కి భగవాన్ జన్మదిన వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఆలయ వ్యవస్థాపకులు కొరిపల్లి రాఘవరావు, సంధ్యాదేవి దంపతులు తొలి పూజ నిర్వహించారు. నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి భక్తులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. భజనలు ప్రత్యేక పూజలతో పాటు పాదుకాభిషేకం, అన్నదానం, ప్రసాదాల వితరణ కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం శివ కార్యక్రమాల్లో అనాధ ఆశ్రమానికి బియ్యంతో పాటు నిత్యవసర వస్తువులను అందజేశారు. అరవింద్ దాసాజీ పర్యవేక్షణలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో నిర్వాహకులు అన్నపూర్ణ తులసి రాజా రవీందర్ తారక్ రఘు తదితరులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.



## కుటుంబం కోసం త్యాగం చేసే మహిళలు వెనుకబడినట్లు కాదు....
## మనం ముందు ఉండడం కోసం వారు మన వెనక నడుస్తారు.

### స్ఫూర్తి విద్యాసంస్థల చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్)

భారతీయ సంస్కృతిలో మహిళలకు ఎంతో గొప్ప స్థానం ఉంది. ఒక తల్లిగా, ఒక సోదరిగా, ఒక భార్యగా, ఒక స్నేహితురాలిగా మహిళలు పురుషుల జీవితంలో ఎంతో గొప్ప పాత్రను పోషిస్తున్నారు. కుటుంబం కోసం త్యాగం చేసే మహిళలు వెనుకబడినట్లు కాదు.. మనం ముందు ఉండడం కోసం వారు మన వెనక నడుస్తారు అన్నారు. వారి జీవితాన్ని తమ కుటుంబం కోసం, సమాజం కోసం అంకితం ఇస్తున్నారు. అలాంటి స్త్రీమూర్తులందరికీ గౌరవించేలా మహిళా దినోత్సవం రోజును జరుపుకోవాలి. మహిళా దినోత్సవం స్ఫూర్తిని ప్రతీరోజు కొనసాగించాలి. మీరు కూడా మీ జీవితంలో ఉన్న మహిళలందరికీ మహిళా దినోత్సవం శుభాకాంక్షలు



## ప్రభుత్వం నీళ్లు ఇస్తుందని
## ఆశపడ్డ రైతులు.. పొట్ట మీద ఎండుతున్న పొలాలు.

### - ప్రభుత్వానికి ఇసుక వ్యాపారం మీద ఉన్న శ్రద్ధ . రైతన్నల పైన లేదు-

### డాక్టర్ ర్యాకల శ్రీనివాస్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్)యాదాద్రి జిల్లాలో నెలకొన్న దుర్భిక్ష పరిస్థితులు సాగునీటి కోసం రైతులు హరిగోశ తీస్తున్నారు అన్నారు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్, పొట్ట దశలో ఉన్న వరి పంటలను కాపాడుకునేందుకు రైతన్నలు నానాయాతన పడుతున్నారు. భూగర్భ జలాలు ఇంకి బోర్లు పోయేకపోవడంతో దిక్కుతోచని స్థితిలో ప్రభుత్వంపై ఆశలు పెట్టుకున్న అడియాసలే అయ్యాయి అని లక్షలకు లక్షలు పెట్టి బోర్లు వేస్తున్న చుక్క నీరు పడటం లేదు. ప్రభుత్వం నీళ్లు ఇస్తుందని ఆశపడ్డ రైతులు జిల్లావ్యాప్తంగా ఎటు చూసినా ఎండిపోయిన బోర్లు అడుగంటిన బావులు, నెర్రలు బారిన నేలలు.. పొట్టమీద ఎండిపోతున్న పంట పొలాలు రైతన్న తో మాట్లాడితే తన్నుకొస్తున్న దుఃఖమని అన్నారు రైతు కంటతడి ప్రభుత్వాన్ని శపిస్తుందని అన్నారు



## విద్యార్థులు ఉపాధ్యాయులైన వేళ
## ఈసీ విద్యాసాగర్ పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవం

సంస్థాన్ నారాయణపుర్, మార్చి 07(వార్త మిర్రర్ నెట్వర్క్ ఇన్చార్జి ఉప్పల వెంకటేష్ ):యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపుర్ మండల కేంద్రంలోని ఈసీ విద్యాసాగర్ ఆదర్శ పాఠశాలలో విద్యార్థులు ఒక్కరోజు ఉపాధ్యాయుల వేలగా స్వపరిపాలన దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు, అనంతరం విద్యార్థిని విద్యార్థులు చక్కటి వేషధారణలతో ఉపాధ్యాయులుగా వారి విధులను నిర్వహించారు సీఎంగా పి.మహేష్, ఎంపీ గా సౌమ్యనాథ్, ఎమ్మెల్యేగా సూరజ్,కలెక్టర్ గా రిత్విక, ఎమ్మార్వో గా అఖిల్,ఎండిఓగా చందు,డిఇఓగా ఉజ్వల, ఎంఈవోగా అక్షర,హెచ్ఎం గా కృష్ణ కౌశిక్ బాధ్యతలు నిర్వహించారు, ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కట్ల భాస్కరాచారి చక్కగా విద్యా బోధన చేసిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతి ప్రధానోత్సవం అందజేయడం జరిగింది, ఈ కార్యక్రమం లో పాఠశాల ఉపాధ్యాయురాలు సుగుణ, వనజ,రమాదేవి, మాధవి, స్వప్న, లావణ్య, శ్రీలత, లక్ష్మి, చంద్రిక, సంగీత, సిహెచ్ స్వప్న, శ్రీలత తదితరులు పాల్గొన్నారు

# జిల్లా ఆసుపత్రి కొండాపూర్ లో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

### - సిబ్బందికీ గిఫ్ట్ లు, రోగులకు పండ్లు పంపిణి

కొండాపూర్ వార్త మిర్రర్ :అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా, జిల్లా ఆసుపత్రి కొండాపూర్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా సిబ్బంది, డాక్టర్లు, నర్సింగ్ అధికారులు, కార్యాలయ సిబ్బంది, పారామెడికల్ సిబ్బంది మరియు శానిటేషన్ కార్మికులకు కృతజ్ఞత సూచికగా బహుమతులు అందజేసి, రోగులకు పండ్లు పంపిణి చేశారు.. అన్ని శాఖల సిబ్బంది సమక్షంలో కేక్ కట్టింగ్ చేసి మరియు సాంస్కృతిక కార్యక్రమాలతో ఈ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ జి. అనురాగిణి రెడ్డి మరియు ఆర్ఎమ్ఓ డాక్టర్ చంద్రకృష్ణ మహిళా సాధికారత మరియు 2025 మహిళా దినోత్సవ థీమ్ 'యాక్సిలరేట్ యాక్షన్' గురించి ప్రసంగించారు. హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ అనురాగిణి రెడ్డి మాట్లాడుతూ ఉమెన్స్ డే సందర్భంగా డిహెచ్ కొండాపూర్ హాస్పిటల్ లో 90 శాతం మహిళలే ఉన్నారనీ, మహిళలలంటే అబల కాదు తబలా అని, ఇంటి నుండీ అంతరిక్షం వరకు చేరుకోగల శక్తి ఉందన్నారు. అన్ని రంగాల్లో రాణిస్తూ కుటుంబానికి, దేశానికి మంచి పేరు తెస్తూ మగాళ్లకు ధీటుగా ఎదుగుతున్నారని తెలిపారు. మహిళలకు ఎంతో ఓర్పు సహనం ఉంటుందనీ, దానికి తగ్గట్టుగా ఎంతో ఇంటిలిజెన్స్ ఉంటుందనీ తెలిపారు. బలము ఉంటుంది కాబట్టి మహిళలు అన్ని రంగాలలో రాణించి విద్యలో ఉన్నత స్థానం సంపాదించుకొని మంచి ఆరోగ్యంతో ఉన్నత స్థాయిలో ఉండాలని కోరుకుంటున్నానని అన్నారు. ఆర్ ఎం ఓ డాక్టర్ చంద్ర కృష్ణ



మాట్లాడుతు ఇంటర్నేషనల్ ఉమెన్స్ డే మార్చి 8న జరుపుకుంటామనీ అది ఇలా హాస్పటల్ జరుపుకోవడ%శీ% చాలా సంతోషంగా ఉందన్నారు.ఉమేన్ లోనే మెన్ ఉన్నారని, ఉమేన్ ఎంపవర్మెంట్ చాలా ఇంపార్టెంట్ ఎందుకంటే మహిళలు దృఢంగా ఉంటేనే మిగతా అందరూ పనిచేయడం జరుగుతుందనీ, ఇంట్లో కాని హాస్పిటల్ లో కానీ ప్రదేశం ఏదైనా మహిళలు బలంగా ఉండాలనీ తెలిపారు. వాళ్ల శక్తే మనకి ఇంపార్టెంట్ ఈ ఇయర్ 2025 తీమ్ ఏంటంటే ఎక్సెలరేట్ యాక్షన్ తీమ్ అని పెట్టుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో అర్. ఎం విజయ కుమారి, మైక్రో బయాలజిస్ట్ అపర్ణ, హాస్పిటల్ డాక్టర్లు, స్టాఫ్ నర్సులు సిబ్బంది శానిటేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## పిల్లల భవిష్యత్తు తీర్చిదిద్దేదీ విద్యాలయాలే
## ప్రాథమిక పాఠశాలకు ఫర్నిచర్ అందజేత

### అమ్మానాన్న అనాథుల పుణ్యక్షేత్రం వ్యవస్థాపకుడు గట్టు శంకర్

సంస్థాన్ నారాయణపుర్, మార్చి 07( వార్త మిర్రర్ ప్రతినిధి చిలువేరు జంగయ్య)

పిల్లల భవిష్యత్తు తీర్చిదిద్దేది విద్యాలయాలే అని అమ్మానాన్న అనాథల పుణ్యక్షేత్ర వ్యవస్థాపకుడు గట్టు శంకర్ అన్నారు, యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపుర్ మండలం లోని ప్రాథమిక పాఠశాలకు ఫర్నిచర్ టేబుల్స్ 21,000 రూపాయల విలువ గల సామగ్రి ని మండల విద్యాధికారి గోలి శ్రీనివాస్ తో కలిసి ఆయన అందజేయడం జరిగింది,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ గ్రామ భవిష్యత్తు ఇక్కడ పాఠశాలలో చదివే విద్యార్థులపై ఆధారపడి ఉంటుందని తెలిపారు, తల్లిదండ్రులు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులు ఉపాధ్యాయులు బాధ్యత తీసుకుంటే పాఠశాల అభివృద్ధికి తను సంపూర్ణ సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సమాచార పౌర సంబంధాల శాఖ విశ్రాంత డిప్యూటీ డైరెక్టర్ రమేష్,పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మాధవరెడ్డి, ఉపాధ్యాయులు ధనమ్మ, అనిత, స్వాతి, గని తదితరులు పాల్గొన్నారు.



## పరేడ్ గ్రౌండ్లో మహిళా దినోత్సవ
## వేడుకలను విజయవంతం చేయాలి

### మున్సిపల్ కమిషనర్ యూసుఫ్

మిర్యాలగూడ మార్చి 7:-( వార్త మిర్రర్) సికింద్రాబాద్ పరేడ్ మైదానంలో శనివారం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలను విజయవంతం చేయాలని మున్సిపల్ కమిషనర్ ఎండీ.యూసుఫ్ కోరారు. శుక్రవారం స్థానిక మున్సిపల్ మీటింగ్ హాలులో జరిగిన మెప్మా రిసోర్స్ పర్సన్స్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ వేడుకల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రులు, అధికారులు పాల్గొంటారని తెలిపారు. మహిళా సాధికారత పథకాలు ప్రకటించనున్నారని ఆయన తెలిపారు. పట్టణంలోని స్వయం సహాయక సంఘాల మహిళా నేతలు, ఆర్పిలందరు తరలి రావాలని మిర్యాలగూడ ఎన్ఎస్పీ రాజీవ్ స్టేడియం మైదానం నుండి రెండు బస్సులు బయలు దేరుతాయని ఆయన తెలిపారు. సమావేశంలో మెప్మా టీఎంసి పి.భక్కయ్య పాల్గొన్నారు.



## జనరిక్ మందులే మేలు:ఎమ్మెల్యే బండారి

కాప్రా,వార్త మిర్రర్,మార్చి 07:జన్ ఔషధి దివస్ సందర్భంగా జమ్మిగడ్డ లోని కుషాయిగూడ ప్రైమరీ హెల్త్ సెంటర్ లో జనరిక్ మందుల గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి,స్థానిక కార్పొరేటర్ సింగిరెడ్డి శిరీష సోమ శేఖర్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ జనరిక్ ఔషధాల ప్రయోజనాల గురించి ప్రజలకు అవగాహన కల్పించడం, అందుబాటు ధర నాణ్యత ఇతర మెడికల్ షాప్ లలో దొరికే మందుల లాగే అదే నాణ్యత అదే పవర్ కలిగి ఉంటాయని వివరించారు.అధిక ధరలు మెరుగైన నాణ్యతను సూచిస్తాయనే అపోహను తొలగించుకోవాలని సూచించారు. ప్రజలందరికీ వీటిపై అవగాహన కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రమాదేవి,మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు,సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి,ఏ ఎస్ రావు నగర్ డివిజన్ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు కాసం మహిపాల్ రెడ్డి,సెక్రటరీ కుమార స్వామి,శోభారాణి,షేర్ మానెమ్మ,లక్ష్మి నారాయణ,ఎస్.ఏ.రహీమ్,మురళి పంతులు,ఉప్పల్ మానవ హక్కుల సంఘం అధ్యక్షుడు గగన్ కుమార్,సిసిఎస్ ప్రెసిడెంట్ పద్మారెడ్డి,బేతల బాలరాజు ,సత్తమ్మ, మాట్లగిరి, యాకయ్య, రాజిరెడ్డి, చిన్నారావు,ప్రమోద్,రాజశేఖర్ రెడ్డి, పిట్టల రాజు, ఆనంద్ ,తిరుమలయ్య, మల్లేష్, సంభాశివ రెడ్డి, కృష్ణ,చంద్ర మౌళి,సత్యనారాయణ,దుర్గా,రమేష్ చారి, సకినాల రవి,కుమార్, మారపాక లక్ష్మీనారాయణ, ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది కాలనీవాసులు పాల్గొన్నారు.

## మహిళలు చేసే ప్రతి పని విజయం
## పొందాలి... మీ ప్రతిభ ప్రపంచం గుర్తించాలి

### అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు- డాక్టర్ ర్యాకల శ్రీనివాస్



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్)

భారతీయ సంస్కృతిలో మహిళలకు ఎంతో గొప్ప స్థానం ఉంది. ఒక తల్లిగా, ఒక సోదరిగా, ఒక భార్యగా, ఒక స్నేహితురాలిగా మహిళలు పురుషుల జీవితంలో ఎంతో గొప్ప పాత్రను పోషిస్తున్నారు. కుటుంబం కోసం త్యాగం చేసే మహిళలు వెనుకబడినట్లు కాదు.. మనం ముందు ఉండడం కోసం వారు మన వెనక నడుస్తారు అన్నారు. వారి జీవితాన్ని తమ కుటుంబం కోసం, సమాజం కోసం అంకితం ఇస్తున్నారు. అలాంటి స్త్రీమూర్తులందరికీ గౌరవించేలా మహిళా దినోత్సవం రోజును జరుపుకోవాలి. మహిళా దినోత్సవం స్ఫూర్తిని ప్రతీరోజు కొనసాగించాలి. మీరు కూడా మీ జీవితంలో ఉన్న మహిళలందరికీ మహిళా దినోత్సవం శుభాకాంక్షలు



## డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి
## ఆధ్వర్యంలో సికింద్రాబాద్‌లో ఘనమైన ఇఫ్తార్ విందు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ మార్చి 7... గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి, టిటియుసి రాష్ట్ర అధ్యక్షులు మోతే శోభన్ రెడ్డి తార్నాకలోని వారి నివాసంలో సికింద్రాబాద్ నియోజకవర్గ ముస్లిం మైనార్టీ లకు ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఉపవాస ప్రార్థనల అనంతరం ఈ విందు జరిగింది.ఈ సందర్భంగా, ముస్లిం సోదరులతో కలిసి వారు మతసామరస్యం, ఆధ్యాత్మికత మరియు శాంతి సందేశాలను పంచుకున్నారు. సికింద్రాబాద్ నియోజకవర్గంలోని వివిధ మస్జిద్‌లకు చెందిన ప్రముఖ మౌల్వీలు, మత పెద్దలు ఈ కార్యక్రమంలో హాజరయ్యారు. అదనంగా, వారిని సన్మానిస్తూ ప్రత్యేక ప్రసంగాలు నిర్వహించడంతోపాటు, సికింద్రాబాద్ నియోజకవర్గంలోని మస్జిద్‌ల అభివృద్ధి కోసం అవసరమైన సహాయాన్ని అందించేందుకు సిద్ధంగా ఉన్నామని వారు హామీ ఇచ్చారు. మతసామరస్యం, సమాజంలోని అన్ని వర్గాల ప్రగతిని లక్ష్యంగా చేసుకుని ప్రతి ఒక్కరూ కలిసి ముందుకు సాగాలని వారు పిలుపునిచ్చారు.కార్యక్రమంలో ముస్లిం సోదరుల కోసం ప్రత్యేకంగా ఆహార పదార్థాలు, ఉపవాసాలకు అనుగుణమైన విందు సరఫరా చేశారు. మహిళలు, పిల్లలు సహా అన్ని వయస్సుల వారు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ ఇఫ్తార్ విందు సికింద్రాబాద్ నియోజకవర్గంలో మతసామరస్యం మరియు సామాజిక ఐక్యతకు ఒక మంచి ఉదాహరణగా నిలిచింది అని డిప్యూటీ మేయర్ గారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నేతి కార్ సురేష్ లాల్, గణేష్ యాదవ్, ప్రవీణ్ లాల్, ఎమ్మార్ ప్రవీణ్ కుమార్, టిఆర్ఎస్ నాయకులు అనిల్ సర్వదే తో పాటు వందలాదిమంది ముస్లిం మైనార్టీలు పాల్గొన్నారు.



## వేసవిలో మెరుగైన తాగునీటిగా అందించాలి

### ఎమ్మెల్యే బి ఎల్ ఆర్

మిర్యాలగూడ మార్చి 7:- (వార్త మిర్రర్)వేసవిలో ప్రజలకు మెరుగైన తాగు నీటి సరఫరా చేయాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బీఎల్ఆర్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం స్థానిక మున్సిపల్ మీటింగ్ హాలులో జరిగిన అధికారులు సిబ్బంది సమావేశంలో ఆయన మాట్లాడుతూ పెద్దదేవులపల్లి ఫిల్టర్ బెడ్ ఏమైనా మరమ్మతులు వెంటనే చేసుకోవాలని నడి వేసవిలో రిపేర్లు వద్దని ఆయన అన్నారు. పట్టణంలో నిర్మాణంలో ఉన్న ఓవర్ హెడ్ ట్యాంకులు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆయన.కోరారు. పారిశుధ్యం దృష్టి సారించాలని సూచించారు. వీధి దీపాలు లేని చోట వేయాలని కోరారు. ఆస్తి పన్ను, నల్లా పన్నులు వసూలు ముమ్మరం చేయాలని సబ్ కలెక్టర్ ఎం. నారాయణ్ అమిత్ కోరారు. పెద్ద బకాయిదరులు, ఎగవేత దారులపై దృష్టి పెట్టాలని ఆయన అన్నారు. సమావేశంలో మున్సిపల్ కమిషనర్ ఎండి.యూసుఫ్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వెంకన్న పాల్గొన్నారు.

# మస్జిద్ కమిటి గురించి మహమూద్ అబద్ధాలు చెప్పారు

## ముసల్లియానే మస్జిద్



మిర్యాలగూడ, మార్చి 7:- గురువారం చేసిన విలేఖరుల సమావేశంలో ఎండి. మహమూద్ ఆలీ మస్జిద్ సరాయే మీరాలం గురించి అన్ని అబద్ధాలు చెప్పారని మస్జిద్ ముసల్లియాన్ (నమాజ్ కు వచ్చే వారు) షేక్ అబ్దుల్లా, ఎం.ఎ.నాహిద్, ఎం.ఎ.సమీఖాద్రీ , ఖాజా హామీదుద్దిన్, ఎండి.అస్లాంలు ఆరోపించారు. శుక్రవారం వారు విలేఖరులతో మాట్లాడుతూ గురువారం మహమూద్ విలేఖరుల సమావేశంలో పూర్తిగా అబద్ధాలు చెప్పారని వారన్నారు. సరాయే మీరాలం మస్జిద్ కమిటీ ఎండి. మహమూద్ ఆలీ అధ్యక్షతన కార్యవర్గాన్ని నవంబర్ 16, 2021లో రాష్ట్ర వక్ఫ్ బోర్డు మూడేళ్ల కాలానికి నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసిందనిమూడేళ్ళ పదవీ కాలం నవంబర్ 16, 2024లో ముగిసిందన్నారు. కమిటీ గడువు పొడిగించ లేదన్నారు. సుమారు 33 సంవత్సరాల క్రితం వక్ఫ్ బోర్డు పర్యవేక్షణలో ముసల్లియాన్ మస్జిద్ తో ఎన్నిక ద్వారా ఎన్నికైనమహమూద్ ఆలి ప్రతి మూడు సంవత్సరాలకుఎన్నిక నిర్వహించకుండా వక్ఫ్ బోర్డు నుండి ప్రతీ సారి పదవీ కాలాన్ని పొడిగించుకుంటూ 33 సంవత్సరాల నుండి తన గుత్తాదిపత్యాన్ని, ఏక చాత్రాధిపత్యాన్ని కొనసాగిస్తున్నారన్నారు. ఆయన పదవీ కాలం ముగిసిన వెంటనే ఎన్నికలు నిర్వహించాలని సంబంధిత అధికారులను, ప్రజాప్రతినిధులను చట్టబద్ధంగా విన్నవించుకున్నామని రాజకీయం లేనే లేదన్నారు. కమిటీ గడువు ముగిసిన తర్వాతనే మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ ఎన్నికలు పెట్టాలని బోర్డుకు సిఫార్సు లేఖ ఇచ్చారన్నారు. కమిటీ ఎమ్మెల్యే రద్దు చేయించారని ఆరోపణ నిరాధారమన్నారు. ఈ విషయంలో అందరికి అపోహలు మహమూద్ ఆలీ కల్పించారన్నారు. వక్ఫ్ బోర్డు కాంప్లెక్స్ కోర్టు ఆదేశాలు రాకముందు, వచ్చిన తర్వాత అద్దెలు వసూలు చేసి వక్ఫ్ బోర్డుకు చెల్లించకుండా తన వద్దనే లక్షలు ఉంచుకున్న ఘనత ఆయనదన్నారు. కాంప్లెక్స్ లో మహమూద్ ఆలీ నివాసముంటూ, నర్సింగ్ కాలేజీ నిర్వహిస్తూ లక్షలు అద్దె చెల్లించని ఘనత ఆయనదన్నారు. వక్ఫ్ బోర్డుకు, ప్రజలకు లెక్కలు చూపని ఘనత ఆయనదన్నారు. ఆయనపై ఆరోపణలు చేసే వారు బాకీ ఉన్నారని ఆయన ఎంత బాకీ లెక్కలు తేల్చాలన్నారు. ప్రజల్లో అపోహలు సృష్టించడం, చనిపోయిన వారిని కూడ వక్ఫ్ బోర్డును బురిడీ కొట్టించి మస్జిద్ కమిటీలో కార్యదర్శిగా నియమింప చేసిన ఘనత ఆయనదన్నారు. మస్జిద్ కమిటీ కేసును హై కోర్టు ఈ నెల 25కు వాయిదా వేయగా తనకే కోర్టు ఉత్తర్వులు అనుకూలంగా వచ్చాయని చెప్పుకునే ఘనత ఆయనదన్నారు. ఆరోపణలు చేసే వారు భక్షకులైతే ఆస్తులు, సొమ్ము కాపాడే వారు బోర్డుకు, ప్రజలకు లెక్కలు ఎందుకు చూపరాన్నారు. మస్జిద్ లో కనీస సౌకర్యాలు మెరుగు పరచ లేదు, బాగోగులు పట్టించుకోలేదన్నారు. మిర్యాలగూడ పట్టణంలో 30 మస్జిద్ లున్నా సరాయే మీరాలం ఒక్కటే వక్ఫ్ బోర్డు పర్యవేక్షణలో ఉంది కమిటీ కాలం ముగిసినందున 15 ఫిబ్రవరి 2025న వక్ఫ్ బోర్డు అధికారులు అధీనంలోకి తీసుకుని బాధ్యతలు చేపట్టారన్నారు. అదేవిధంగా మస్జిద్ బోరు మోటార్ చెడి పోతే వక్ఫ్ ఇన్స్పెక్టర్ చే కొత్త మోటార్ బిగించడం జరిగిందన్నారు. మరీ సేవ చేస్తున్న వారు ఎక్కడ దాక్కున్నారన్నారు. మసీదులోని వస్తు, సామాగ్రి జాబితా రాసుకుని, సిసి కెమెరాలు తొలగించి వక్ఫ్ బోర్డు అధికారులు తీసుకెళ్లారన్నారు. సీసీ కెమెరాల ధ్వంసం చేశారన్నది పచ్చి అబద్ధమన్నారు. ముగిసిన కమిటీని ఎందుకు కొనసాగించాలి, ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికలు నిర్వహించాలని కోరుతున్నామన్నారు. అంతే ఎవరు గెలిస్తే వారే అన్నారు. సమావేశంలో ఎండి.ముజీబ్, ఎండీ.అరిఫ్, ఎండీ.ఆసిఫ్, హంజా ఖాద్రీ, తదితరులు పాల్గొన్నారు




## ప్రభుత్వ రంగ బ్యాంకు ఉద్యోగుల ధర్నా

మిర్యాలగూడ, మార్చి 7:-( వార్త మిర్రర్)తమ డిమాండ్లు పరిష్కరించాలని కోరుతూ యుఎఫ్బియు పిలుపు మేరకు ప్రభుత్వ రంగ బ్యాంకు ఉద్యోగులు శుక్రవారం స్థానిక రాజీవ్ చౌక్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉద్యోగ సంఘాల నాయకులు మాట్లాడుతూ ఐదు రోజుల బ్యాంకు పనుల నిర్వహణ, అన్ని కెడర్లలో ప్రతి సంవత్సరం ఉద్యోగ నియామకాలు జరపాలని, ఔట్ సోర్సింగ్ విధానాన్ని తీసి వేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జీవన్ కుమార్, పెరుమాల్ల సైదులు, కె. రాంబాబు, ప్రసాద్, సందీప్, ఎం.కృష్ణారెడ్డి, బాలునాయక్, నరేష్ పాల్గొన్నారు.

# దేవరకొండ లో ఇసుక రిచ్ లపై అధికారుల సమావేశం

**ఈ నెల 10 నుండి వినియోగదారులకు అందుబాటులో ఇసుక**

**ముదిగొండ, తాటికోల్ గ్రామాల నుండి ఇసుక సరఫరా**

**మన ఇసుక వాహనం ఆప్ ను సద్వినియోగం చేసుకోవాలన్న అధికారులు**



దేవరకొండ మార్చి 07 వార్త మిర్రర్ :తెలంగాణ రాష్ట్రంలో ఇసుక అక్రమ రవాణాను నియంత్రించడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మన ఇసుక వాహనం అమలు చేసిందని నల్లగొండ జిల్లా మైనింగ్ ఏడి జాకోబ్ అన్నారు. శుక్రవారం నాడు దేవరకొండ పట్టణంలోని స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో మండల తాసిల్దార్ ఎంపీడీవో పట్టణ సీఐ మైనింగ్ ఏడి విస్తృతసాయి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో భాగంగా జిల్లా మైనింగ్ ఏడి జాకోబ్ మాట్లాడుతూ దేవరకొండ మండలంలో ఇసుక రీచ్ లను ముదిగొండ తాటుకోల్ గ్రామాలలో గుర్తించామని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో మైనింగ్ ఏడి జాకోబు మాట్లాడుతూ గృహ వినియోగ అవసరాల కోసం సరసమైన ధరలకు ఇసుకను అందించడానికి తెలంగాణ ప్రభుత్వం మన ఇసుక వాహనం అనే యాప్ ను ప్రత్యేకంగా రూపొందించి నూతన పథకాన్ని అమలు చేసిందని వారన్నారు. మన ఇసుక వాహనం ద్వారా ప్రభుత్వనికి ఆదాయం తో పాటు స్థానికులకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని వారన్నారు. ఈ విధానంలో ఇసుకను వినియోగదారులకు సరసమైన ధరలకు అందుబాటులో ఉంటుందని వారు తెలియజేశారు. అంతేకాకుండా ఆన్లైన్ ద్వారా బుక్ చేసుకున్న ఇసుకకు రవాణా ఖర్చులు మొత్తం వినియోగదారులు చెల్లించాల్సి ఉంటుందని వారు తెలిపారు. అదేవిధంగా ట్రాక్టర్ ద్వారా ఇసుకను చేరవేసేవారు ట్రాక్టర్ యొక్క రిజిస్ట్రేషన్ కార్డు ఇంజన్ నెంబర్ తో పాటు ఇన్సూరెన్స్ పొల్యూషన్ ట్రాక్టర్ డ్రైవర్ యొక్క లైసెన్స్ వారి యొక్క బ్యాంకు సెల్ ఫోన్ నెంబర్ వివరాలను ఆన్లైన్లో పొందుపరుస్తూ ట్రాక్టర్ యొక్క యజమాని 15 వేల రూపాయలను డిపాజిట్ చేయాల్సి ఉంటుందని, ఇసుకను బుక్ చేసుకునే వారు మన ఇసుక వాహనం ఆప్ ద్వారా చేసుకోవచ్చని 20 కిలోమీటర్ల వరకు సగటు రేటును నిర్ణయిస్తూ 20 కిలోమీటర్ల పైబడిన వారికి వేరే ధరను ఆన్లైన్లో నిర్వహిస్తుందని మైనింగ్ ఏడి జాకోబ్ తెలియజేశారు. అక్రమంగా ఇసుకను తరలిస్తే తరలించిన వారిపై ప్రభుత్వపరమైన కఠిన చర్యలు ఉంటాయని, వాటితోపాటు లైసెన్స్ లేని డ్రైవర్ పై కూడా ప్రభుత్వపరమైన చర్యలు తీసుకోవడంలో వెనుకాడేది లేదని ఆయన తెలియజేశారు. వినియోగదారులు ప్రజలు సందేహాలు సలహాలు అక్రమంగాఇసుకను తరలించిన 9441261722 నంబర్ను సంప్రదించాలని ఆయన కోరారు.

## జీవితంలో గెలవాలంటే ఏది శ్రేష్ఠమైన జీవన విధానం



వార్త మిర్రర్ రాయికల్ (తిరుమల శంకర్) మార్చి 7ర్యాంకింగ్స్ గురించి అస్సలు ఆలోచించవద్దు. మీ ఏకైక లక్ష్యం ఎప్పుడూ వెనక్కి తగ్గకూడదు అంతే. సమయాన్ని వృథా చేయకండిబీ సమయం చాలా విలువైనది, మీ జీవితం పరిమితమైనది. ప్రార్థనలు, నిద్ర, పని, భోజనం, బాధ్యతలు, వ్యాయామయిఇవన్నీ సక్రమంగా చేయండి. ఒక అద్భుతం కోసం ఎదురుచూడవద్దు. అవకాశాలు వస్తాయని ఆశించకండిబీ మీరు మీకోసం అవకాశాలను సృష్టించుకోవాలి. నేర్చుకోవడంలో బాధ, భోజనం గురించి చిన్నపిల్లలలా ఫిర్యాదు చేయకండి. ఒక యోధుడిలా, సహనంతో కూడిన, మంచి వ్యక్తిత్వాన్ని నిర్మించుకోండి. పరిస్థితులు ఎంత కఠినంగా ఉన్నా, అందుకు అలవాటు పడండి, కింద పడినప్పుడు, మళ్లీ లేచేందుకు సిద్ధంగా ఉండండి. మీరు అనుకున్న దానికంటే బలమైనవారు. సమతుల్యమైన ఆహారం, తగినంత నిద్ర, స్థిరమైన శిక్షణ, ధైర్యంతో కూడిన చిరునవ్వు, ఆత్మవిశ్వాసం, మంచి శరీరం, ఈ లక్షణాలు మీ లోపలే దాగి ఉన్నాయి. మీరు ఓ విజేతగా పుట్టారు. నలుగురితో కలిసే సందర్భాలు మీ తెలివితేటలను కొంత పెంచవచ్చు, అవసరం అయితే కలవండి, కానీ అతిగా వద్దు. ఎవరినైనా ఆదర్శంగా తీసుకోవడం మీ ఆలోచనా విధానాన్ని పూర్తిగా నాశనం చేస్తుంది. మీ గొప్ప స్వభావమే మీకు ఆదర్శం కావాలి. మీరు మూఢుడిగా పుట్టలేదుబీ మీ మనస్సును చాకచక్యంగా ఉపయోగించకుండా చేయడం మాత్రం నిజమైన అజ్ఞానము. జీవితంలో పూర్తిగా ఎవరిమీదా ఆధారపడవద్దు. ఎవరితోనైనా సరే దగ్గరగా ఉండండి, కానీ వాళ్ల లేని పరిస్థితిని కూడా ఊహించుకోండి. అప్పుడు మీ ఆలోచనా విధానం బలంగా ఉంటుంది. ఇతరులు కోసం మారిపోవద్దు. పక్కవాడికోసం మీ జీవనశైలిని మార్చుకోవద్దు, మారడానికి ఒప్పుకోకండి. మీరు మీరు ఎలా జీవించాలనుకుంటారో అలా జీవించండిదేవునికి నచ్చే విధంగా. అదే శ్రేష్ఠమైన జీవన విధానం.



## కాన్షిరాం జయంతిని ఘనంగా నిర్వహించాలి బిరుదుల లక్ష్మణ్, బి.ఎన్.పి. జిల్లా ఉపాధ్యక్షులు

వార్త మిర్రర్ రాయికల్ (తిరుమల శంకర్) మార్చి 7

బహుజన్ సమాజ్ పార్టీ అద్వర్య%శీ%లో జగిత్యాల జిల్లా వ్యాప్తంగా కాన్షీరాం జయంతిని గ్రామ గ్రామన ఘనంగా నిర్వహించి నివాళులు అర్పించాలి. డా?బి.ఆర్. అంబేద్కర్ అలోచిన విధానం కాన్షీరాం పని విధానం, ప్రజలందరికి తెలిసి విధముగా అనేక కార్యక్రమాలు నిర్వహించాలని, విద్యర్థులు, మెదావులు, కాళాకారులు, ప్రతి ఒక్కరికి తెలియచేయాలని, జయంతిని విజయవంతం చేయాలని బహుజన్ సమాజ్ పార్టీ ఉపాధ్యక్షులు బిరుదుల లక్ష్మన్ న్యాయవాది, కోరుతున్నారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా చిర్ర శంకర్, బి.ఎస్.పి.జిల్లా ఇంచార్జ్, బొల్లంపెల్లి సంపత్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి, ముఖ్య అతిధులుగా పాల్గొంటారు. నాయకులు ప్రజలందరు పాల్గొని విజయవంత చేయాలని కోరుతున్నారు. ఈ రోజు కార్యక్రమంలో పెంట మల్లేశం, బిఎస్.పి. సినియర్ నాయకులు పెగడపెల్లి మరియు ఇతరులు పాల్గొన్నారు.



## నగర డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డిని జ్ఞాపకతో సత్కరించిన ఏం.ఆర్ ప్రవీణ్ కుమార్

సికింద్రాబాద్, వార్త మిర్రర్ మార్చి 7.. నగర డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి నివాసంలో జరిగిన ఇఫ్తార్ విందులో పలువురు కాంగ్రెస్ నాయకులు, మైనారిటీ సోదరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎం.ఆర్ ప్రవీణ్ కుమార్ డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి,టీటీయూసి రాష్ట్ర అధ్యక్షులు మోతే శోభన్ రెడ్డిలకు దంపతులకు జ్ఞాపకను అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు నేతికార్ సురేష్ లాల్ తదితరులు పాల్గొన్నారు.



## గాజీనగర్ తండా లో ప్రారంభమైన నవ్ నగ్రి (హెూళీ) సంబరాలు

దేవరకొండ మార్చి07 వార్త మిర్రర్ :

కీర్తిశేషులు నేనావత్ లోక్య నాయక్ స్మృతి తో అనాదిగా తరతరాలుగా జరిపేటటువంటి గిరిజన సాంప్రదాయ హెూలీ సంబరాలు ఈనెల 7,నుండి ప్రారంభమై 15 కామెడీతో పూర్తవుతుందని తెలిపారు. దేవరకొండ నియోజకవర్గంలోని కొండమల్లేపల్లి మండలంలో గల కారోబార్ తండా గుడి తండా వద్య తండాలతోపాటు దాని చుట్టుపక్కల ఉన్న తండాలతో కలిసి పదివేల మందితో అత్యంత వైభవంగా హెూలీని నిర్వహించనున్నట్లు నేనావత్ జీవన్ తెలిపారు. తెలంగాణలోనే అత్యధిక తండాలను ఏకీకృతం చేస్తూ హైందవ గిరిజన సాంప్రదాయాలతో జరిగేటువంటి పండగను పరిసర ప్రాంతాల్లో ఉన్నటువంటి గిరిజనులు సైతం హాజరై విజయవంతం చేయాలని తెలిపారు. నేటినుండి గ్రామ పెద్దలు మాన్యాబావోజీ సేవ్యా బావోజీ కరోబార్ జీవన్ మోహన్ దావో పాల్గొంటారని వారు తెలియజేశారు.



## 118 మూలకాలను చూడక చదివిన విద్యార్థుల కు నగదు పురస్కారం

వార్త మిర్రర్ రాయికల్ (తిరుమల శంకర్) మార్చి 7

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం భూపతిపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో 9వ తరగతి చదువుతున్న విద్యార్థులకు భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు బొల్లె చిన్నయ్య నిర్వహించిన విస్తృత ఆవర్తన పట్టిక లోని 118 మూలకాల చూడక చదవాలని పోటీ నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా 118మూలకాలను చూడక చదివిన తాడూరి అన్విత, ధనరేకుల గంగోత్రి, బండి శ్రీవల్లి, మామిడిపెల్లి సరస్వతి మరియు నూకల సాత్విక్ లకు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు యూ.వి రమణి చేతుల మీదుగా సంబంధిత సబ్జెక్టు ఉపాధ్యాయులు బొల్లె చిన్నయ్య నగదు బహుమతి ప్రోత్సాకంగా అందజేశారు. ఈ కార్యక్రమం లో పాల్గొన్న ప్రధానోపాధ్యాయురాలు యూ.వి. రమణి మరియు ఉపాధ్యాయులు శంకరయ్య, మహేష్, సహాభాజ్ హుస్సేన్, సంజయ్ కుమార్, ఖమారుద్దీన్, వేణుగోపాల్, రాజగోపాల్, సురేష్, పుష్పలత, భవాని, సరోజన, శైలజ వంశీధర్రావు లు ఉపాధ్యాయులు చిన్నయ్య ను, విద్యార్థులను అభినందించారు.



## ఆర్య వైశ్యుల ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు

వార్త మిర్రర్ రాయికల్ (తిరుమల శంకర్) మార్చి 7

అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని ఆర్యవైశ్య మహిళ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ముందస్తుగా మహిళా దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. మహిళలకు వివిధ రకాల పోటీలు నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ మహిళా అధ్యక్షురాలు జిల్లాల లావణ్య, ప్రధాన కార్యదర్శి సిద్ధంశెట్టి స్వప్న, కోశాధికారి అయిత మాధవి తోపాటు మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## మల్టీ పర్పస్ వర్కర్ విధానం రద్దు చేయాలి, జీ.వో నెంబర్ 51 సవరించాలి

**- గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యల పై , యంపి,డీ,వో, ఎంపివో, సారంగాపూర్ కి వినతి**

వార్త మిర్రర్ రాయికల్ (తిరుమల శంకర్) మార్చి 7

గ్రామ పంచాయతీ కార్మికులకు గత 2024 సంవత్సరములో ఉన్న నవంబర్, డిసెంబర్ నెలలో ఉన్న రెండు నెలల పెండింగ్ లో ఉన్న వేతనాలు పై మరియు రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగుల తరహాలో ప్రతి నెలా ఒకటో తేదీన సిబ్బందికి వేతనాలు గ్రీన్ ఛానల్ ద్వారా సిబ్బంది యొక్క బ్యాంక్ ఖాతా లో వేతనాలు ఇస్తామని చెప్పి నేటికీ 2025 సంవత్సరం జనవరి నెల ఫిబ్రవరి నెల గడిసింది. మార్చి వారం దాటిన నేటికీ వేతనాలు అందక మాకుటుంబాలు పూట గడవడం దిన దిన గండంగా మారటంతో ఈ వేతనాలు పై మల్టీ పర్పస్ వర్కర్ విధానం రద్దు చేయాలని, జీ వో, నెంబర్ 51 సవరించాలని పాత పద్ధతిలోనే కేటగిరీల వారీగా విధులు నిర్వహిస్తున్న వారికి వేతనాలు సవరించాలని, పర్మినెంట్ చేయాలని ఉద్యోగ భద్రత కల్పించాలని, ప్రమోషన్ల ఇవ్వాలని, 15 లక్షల ఇన్సూరెన్స్ అమలు చేయాలని, ఆన్ లైన్ లో పేర్లు లేనివారి పేర్లనునమోదు చేయాలని, 2025 – 2026 అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు లో ప్రత్యేక వేతనాలకు బడ్జెట్ కేటాయించుటకై రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని కోరుతూ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శుక్రవారం మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి మరియు మండల పంచాయతీ అధికారి సారంగాపూర్ కి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమం లో తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సీఐటీయూ జగిత్యాల జిల్లా కమిటీ కార్యదర్శి పులి మల్లేశం, ఏవుసం కొండయ్య, గజ్జెల గంగలచన్న, ఆర్కిళ్ళ దుబ్బయ్య, అరికిళ్ళ లింగయ్య, బెక్కం లక్మిరాజం, చిల్మల లచయ్య, బెకం రాజయ్య, ఉప్పులపు పోషాని, నాథరి గంగమ్మ, బొమ్మెన పోషమ్మ, నక్క లక్ష్మి పాల్గొన్నారు.